# Real Hyderabad ignored to pursue Hitec City: Kishan

**DC CORRESPONDENT**
HYDERABAD, DEC. 21



Union minister G. Kishan Reddy interacts with school kids during his padayatra at Adikmet division on Wednesday.
— *DEEPAK DESHPANDE*

Union minister G. Kishan Reddy on Wednesday said the Telangana state government has completely ignored development of the city where either the AIMIM, or the BRS does not represent Assembly constituencies that fall in the city.

The minister who undertook a padayatra in the Secunderabad Lok Sabha constituency he represents in Parliament, also said during the course of the day-long walk, that the Telangana state government has no concept of what an international city is, and tries to get away by displaying Hitec City as some main rains the only showpieces to stake this false claim.

Kishan Reddy, who walked through Nampally, Asifnagar, and Musheerabad Assembly segments that are part of the Secunderabad Lok Sabha constituency, said localities in non-AIMIM and non-TRS represented areas in the city were suffering from bad roads, poor street lighting, and supply of polluted drinking water. "It is pathetic that the GHMC says it does not have funds to replace burnt out street lamps. In several localities, people are living without access to basic amenities. Never before have we witnessed GHMC contractors holding dharnas demanding that their bills be cleared," he said.

"The real Hyderabad is being ignored in the pursuit of developing areas of Hitec City. The state government must spend more to ensure equitable development across all localities of Hyderabad, especially as this city provides 8 per cent of all revenues earned by the Telangana government," he said.



ముషీరాబాద్‌లో పర్యటిస్తున్న కిషన్‌రెడ్డి

# అభివృద్ధి హైటెక్ సిటీలో మాత్రమేనా?

- **బస్తీల్లోని సమస్యలు కేసీఆర్ ప్రభుత్వానికి కనబడవా**
- **కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్**

**ముషీరాబాద్/మెహిదీపట్నం,వెలుగు:** హైదరాబాద్ అభివృద్ధి అంటే హైటెక్ సిటీలో మాత్రమే అన్నట్టు కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ప్రధాన రోడ్లకు రంగులు పూసి హైదరాబాద్ ఎంతో అభివృద్ధి జరిగినట్లుగా జనాన్ని మభ్యపెడుతోందన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్, రాంనగర్ డివిజన్లలో అధికారులతో కలిసి కిషన్ రెడ్డి బుధవారం పాదయాత్ర చేశారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలు ఉండే కాలనీలు, బస్తీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయన్నారు. డ్రైనేజీ, వర్షపు నీటితో రోడ్లు గుంతలమయంగా మారాయని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ నిధులను ఇతర ప్రాంతాలకు తరలించి ఇక్కడి జనాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు రవి చారి, సుప్రియ, రచన శ్రీ, దీపిక, బీజేవైఎం నగర అధ్యక్షుడు మద్దూరి శివాజీ, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆసిఫ్‌నగర్‌లో పాదయాత్ర**

అభివృద్ధి పనులకు సీఎం కేసీఆర్ నిధులు కేటాయించడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్ నగర్, మల్లేపల్లి డివిజన్లలోని పలు బస్తీల్లో బుధవారం కిషన్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐఎంకు బలం లేని అనేక బస్తీలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. నిధులు లేక సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. పాదయాత్రలో గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్, బీజేపీ సీనియర్ నేత భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అంటే హైటెక్‌సిటీ కాదు!

- బస్తీల్లో, కాలనీల్లో ఉంది... వాటి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజం

ముషీరాబాద్ (హైదరాబాద్): హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్ కాదని హైదరాబాద్ నగరం పేదలు నివసించే బస్తీల్లో, కాలనీల్లో ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వీటి అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్, రాంనగర్ డివిజన్‌లలోని పలు బస్తీలు, కాలనీల్లో అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. పేదలు, చిన్నచిన్న ఉద్యోగులు నివసించే కాలనీలు, బస్తీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. హైదరాబాద్ నగర అభివృద్ధి అంటే హైటెక్‌సిటీ అభివృద్ధి అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. నిజమైన హైదరాబాద్ అంటే ఓల్డ్‌సిటీ, ఖైరతాబాద్, ముషీరాబాద్, అంబర్‌పేట్, సికింద్రాబాద్, సనత్‌నగర్‌లతోపాటు అనేక ప్రాంతాలున్నాయన్నారు. మెయిన్‌రోడ్లమీద రంగులు పూసి హైదరాబాద్ అభివృద్ధి జరిగిందని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా డ్రైనేజీ, వర్షపునీరు, కలుషిత మంచినీరు, రోడ్లపై గుంతలు, వీధిలైట్ల సమస్యలను చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో ఒక్క హైదరాబాద్ నుంచే 80 శాతం రెవెన్యూ వస్తోంటే.. నగర అభివృద్ధికి 8 శాతం నిధులు కూడా ఖర్చుపెట్టడం లేదని చెప్పారు. హైదరాబాద్‌లోని రెండు ప్రధాన శాఖలైన జీహెచ్‌ఎంసీ, జలమండలి అప్పుల ఊబిలో చిక్కి చిన్న చిన్న పనులకు సైతం నిధులు విడుదల చేయలేని దుస్థితి నెలకొందని దుయ్యబట్టారు. అందువల్ల ప్రభుత్వం బస్తీల్లో ఉండే నిజమైన హైదరాబాద్ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.



పాదయాత్రలో ప్రజల ఫిర్యాదులను స్వీకరిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# పాత నగరాన్నీ అభివృద్ధి చేయండి



అడిక్‌మెట్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

రాంనగర్, బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: హైటెక్ సిటీ, కోకాపేట, మాదాపూర్, కొండాపూర్, ఎకనామిక్ సిటీలను అభివృద్ధి చేస్తూ, హైదరాబాద్ విశ్వ నగరంగా మారుతోందని ప్రజలను మభ్యపెట్టడం సరికాదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ, అఫ్జల్‌గంజ్, ఖైరతాబాద్, గౌలిగూడ, ముషీరాబాద్, అంబర్‌పేట, సనత్‌నగర్, సికింద్రాబాద్‌లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్, రాంనగర్ డివిజన్లలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కరోనా కారణంగా అనేక పనులు నిలిచిపోయాయన్నారు. కాలనీలు, బస్తీలు చాలా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని వాపోయారు. డ్రైనేజీ, కలుషిత తాగునీరు, రోడ్లు, వీధి దీపాల సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నగరం నుంచి 80 శాతం ఆదాయం వస్తున్నా 8 శాతం నిధులు కూడా ఖర్చు పెట్టలేని పరిస్థితి ఉందన్నారు. జీహెచ్ఎంసీ, జలమండలిలో నిధుల కొరత ఉందని, గుత్తేదారులకు బిల్లులు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు.

## అధికారుల పనితీరుపై అసంతృప్తి

జీహెచ్ఎంసీ సర్కిల్-15 డీఎంసీ హరికృష్ణ, ఇంజినీరింగ్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జలమండలి డీజీఎం దిలీప్ కుమార్‌పై అసహనం వ్యక్తం చేశారు. పని చేయాలని ఉందా.. వెళ్లిపోవాలని ఉందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జలమండలిపై మండిపాటు

రాంనగర్: పనులు చేయకుంటే జలమండలి కార్యాలయంపై దాడి చేసి కుర్చీలు విరగొట్టండని కేంద్ర మంత్రి కార్పొరేటర్‌కు సూచించారు. బుధవారం ముషీరాబాద్ డివిజన్‌కు పాదయాత్రకు బయలుదేరే ముందు అడిక్‌మెట్ సామాజిక భవనం వద్ద.. డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని, కనీస మర్యాద కూడా ఇవ్వడంలేదని రాంనగర్ కార్పొరేటర్ రవిచారి కేంద్ర మంత్రితో ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న నారాయణగూడ జీఎం రామకృష్ణ, చిలకలగూడ డీజీఎం దిలీప్‌లను.. మీ ఏఈ ఎక్కడ అని అడగటంతో రాలేదని బదులిచ్చారు. దిలీప్ మాట్లాడుతూ నాలుగు నెలల్లో రూ.20 లక్షల వరకు ఖర్చు చేశామని పేర్కొన్నారు. నాలుగు నెలల్లో రూ.20 లక్షలు ఖర్చు చేయడం గొప్ప కాదు.. మీ ఇంటి నుంచి తెచ్చి ఖర్చు చేశావా.. సమస్యలపై ఫిర్యాదు అందగానే స్పందించాలని మండిపడ్డారు.



# అభివృద్ధి అంటే హైటెక్ సిటీ ఒక్కటే కాదు

- మిగతా ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలి
- బస్తీల్లో తాగునీటికి కటకట, రోడ్లపై పారుతున్న మురుగునీరు
- జనం అవస్థలను గాలికొదిలేసిన సర్కార్
- సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పాదయాత్రలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** అభివృద్ధి అంటే కేవలం హైటెక్ సిటీ ఒక్కటే కాదని, రాష్ట్ర ప్రభుత్వం హైటెక్ సిటీవైపు మాత్రమే చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఓల్డ్ సిటీ, సికింద్రాబాద్‌తో పాటు పలు డివిజన్లలోని ప్రజా సమస్యల్ని ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆయన మండిపడ్డారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బుధవారం పాదయాత్ర చేసిన ఆయన ముషీరాబాద్, నాంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీల్లో తాగునీరు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని, రోడ్లు సరిగాలేక మురుగు నీరు రోడ్లపై పారుతుంటే జనం అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని, రాష్ట్ర ప్రభుత్వం తమ దృష్టిని కేవలం హైటెక్ సిటీ మీదే పెట్టిందని విమర్శించారు. అంతకు ముందు హైదరాబాద్ నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్ నగర్, మల్లేపల్లి డివిజన్‌లలో పాదయాత్ర చేసిన కిషన్ రెడ్డి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డివిజన్‌లలోని సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్తీలపై రాష్ట్ర ప్రభుత్వానికి చిన్నచూపు ఉందని, వీధి దీపాలకు కోసం నిధులను కూడా కేటాయించట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# Govt. ignoring slums, only showing Hi-Tech City as development: Kishan

**The Hindu Bureau**
HYDERABAD

Union Minister for Tourism, Culture and Northeast Development G. Kishan Reddy criticised the State government for ignoring the basic amenities in slums of the twin cities like drinking water supply, streetlights, sewerage and roads even while touting Hyderabad as an international city on Wednesday.

"Chief Minister K. Chandrasekhar Rao has promised to transform the city into Istanbul but the reality is the slums are beset with infrastructure issues with a clear bias against taking up works in areas where the ruling party is weak," he charged, after walking through Nampally and Musheerabad areas the entire day along with partymen and officials.



G.Kishan Reddy

Mr. Reddy, also the Secunderabad MP, demanded that the government take up the pending works on a war footing without further delay.

The Minister began his tour in Mallepally, Asifnagar and surroundings before moving towards Adikmet, Ramnagar and other areas where he received complaints from people about leaking drains, inadequate water supply, bad roads, and so on.

He later told the media it was unfortunate that the GHMC did not have funds to take up streetlighting and lamented the situation in slums.

"Is it enough to showcase Hi-Tech City and the environs as development while scores of people in slums are living in poor conditions," questioned Mr. Reddy.